

## నామకరణ వేడుకల్లో పాల్గొన్న సంజీవరెడ్డి

**ప్రజాపక్షం/మోటకొండూరు :** మోటకొండూరు మండల పరిధిలోని నాంచారిపేట గ్రామానికి చెందిన యూత్ కాంగ్రెస్ నాయకులు పోతాగాని శివ గౌడ్ కుమారుని నామకరణ వేడుకల్లో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు యెల్లంల సంజీవరెడ్డి పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నాంచారిపేట గ్రామ కాంగ్రెస్ నాయకులు, గ్రామ యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రవికుమార్ జన్మదిన వేడుకలు



**ప్రజాపక్షం/భువనగిరి రూరల్ :** తంగళ్ళపల్లి రవికుమార్ పుట్టినరోజు సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు హేరే కార్ శ్రీను ఆధ్వర్యంలో శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద కేక్ కటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తంగళ్లపల్లి రవికుమార్ కాంగ్రెస్ పార్టీ కోసం ఎన్నో సేవలు చేసి ప్రజల మన్ననలు పొందారన్నారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ ఉన్నత స్థానం రావాలి అని ఆ రేణుక ఎల్లమ్మను వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో శేఖర్, శ్రీకాంత్, కరీం, శివ, శివుడు, సినిమా యాదవ్, బోయిని బాలయ్య, ఎల్లయ్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## మోదీ 11 ఏళ్ల పాలన దినోత్సవం

**ప్రజాపక్షం/తుర్కపల్లి :** మండల కేంద్రంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు మేకల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోడీ 11 ఏళ్ల పాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జాతీయ ఎస్సీ మోర్చా కార్యవర్గ సభ్యుడు వేముల అశోక్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పడాల శ్రీనివాస్‌లు మాట్లాడుతూ మోడీ 11 సంవత్సరాల పాలనలో ప్రభుత్వం ప్రపంచంలో 16వ స్థానంలో ఉన్న భారతదేశ ఆర్థిక వ్యవస్థను నాల్గవ స్థానంలో నిలిపారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల పార్టీ అధ్యక్షుడు బానోతు శంకర్ నాయక్, కొక్కొండ లక్ష్మీనారాయణ గౌడ్, కందుకూరి చలమయ్య, జిల్లా కౌన్సిల్ సభ్యుడు చాంద్ పాషా, బోరెడ్డి పురుషోత్తం రెడ్డి, బొల్లు నరసింహ యాదవ్, మాలోతు రమేష్ నాయక్, జక్కుల వెంకటేష్, మేకల పాండు యాదవ్, రామచంద్రం పాల్గొన్నారు.



## బచ్చలకూర జార్జి లేని లోటు తీర్చలేనిది




**ప్రజాపక్షం/కోదాడ:** నమ్మిన సిద్ధంతానికి కట్టుబడి అందరికి ఆదర్శప్రాయంగా బచ్చలకూర జార్జి చివరకు జీవించారని విశ్రాంత ఉపాధ్యాయుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెళ్ల సీతరామయ్య అన్నారు. ఆదివారం కోదాడ పట్టణంలోని పెన్షనర్స్ భవన్‌లో కోదాడ యూనిట్ సభ్యులు వేనేపల్లి శ్రీనివాసరావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు, రచయిత, తెలంగాణ ఉద్యమకారుడు,. హేతువాది బచ్చలకూర జార్జి సంతాప సభలో వారు పాల్గొని మాట్లాడారు. ఉద్యోగం సాధించి ఉపాధ్యాయునిగా ఎంతోమంది విద్యార్థులను ఉన్నత స్థానాలు చేరేందుకు కృషి చేశారని అన్నారు. దళితుల్లో నిరక్షరాస్యత, అంటరానితనం రూపుమాపేందుకు తన భార్యతో కలిసి చదువు వెలుగు ఉద్యమంలో పనిచేశారని కొనియాడారు. సమాజంలో జరుగుతున్న అణిచివేత కుల వివక్షత, అవినీతి, అక్రమాలు మూఢ విశ్వసాలకు వ్యతిరేకంగా పోరాడారని అన్నారు. జార్జి మృతి ఉపాధ్యాయ లోకానికి తీరనిలోటు అన్నారు. ఈ కార్యక్రమంలో పందిరి ర ఘువరప్రసాద్, పొట్ట జగన్‌మోహన్‌రావు, విద్యాసాగర్, గడ్డం నర్సయ్య పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపులో అవకతవకలు



**ప్రజాపక్షం/ నాంపల్లి:** మునుగోడు నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులో అవినీతి,అవకతవకల జరిగినట్లు ఆరోపిస్తు బీజేవైఎం రాష్ట్ర నాయకులు పానగంటి మహేష్ గౌడ్ ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రివర్యులు జి కిషన్ రెడ్డి కలిసి శనివారం రాష్ట్ర కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఆర్థికంగా స్థిరంగా ఉన్న వారికి ఇండ్లు మంజూరు కావడం ఇప్పటికే ఇండ్లు కలిగిన వారికి మళ్లీ ఇండ్లు కేటాయించడం కొంతమంది స్థానిక నాయకులు భారీ లంచాలు తీసుకుని తమ పార్టీ కార్యకర్తలకే ఇండ్లు కేటాయించడం వాస్తవికంగా అర్హులైన గిరిజనులు, బీద ప్రజలు, మహిళలు, నిరుపేదలు విస్మరించబడటం ఈ అంశాన్ని దృష్టిలోకి తీసుకుని తక్షణమే విచారణ జరిపిస్తామని, దుర్వినియోగానికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం కోసం బిజెపి పోరాటం చేస్తుందని కేంద్ర మంత్రి హామీ ఇచ్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సోషల్ మీడియా నాయకులు నకిరేకంటి రఘు గౌడ్, సాయి, కర్నాటి శివ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులకే ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలి




**ప్రజాపక్షం/చండూరు:** అర్హత ఉన్న ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యదర్శి బొడిగె అశోక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం పార్టీ మండల మున్సి పల్ శాఖల ఆధ్వర్యంలో చండూరులోని శీలా అనసూయ ఫంక్షన్ హాల్లో నిర్వహించన చండూరు కార్యశాల కార్యక్రమానికి బొడిగె అశోక్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ మునుగోడు నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇండ్ల మంజూరులో కాంగ్రెస్ నాయకులు ఇష్టానురీతుగా వ్యవహరిస్తూ అర్హులను పక్కకు పెట్టి అనర్హులకు ఇండ్లు పెట్టిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. లేనిచో బిజెపి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల మున్సిపల్ అధ్యక్షులు ముదిగొండ ఆంజనేయులు , పందుల సత్యం గౌడ్ , రాష్ట్ర ఓబిసి మోర్చ అధికార ప్రతినిధి కోమటి వీరేశం , సింగిల్ విండో డైరెక్టర్ బోడ ఆంజనేయులు , జిల్లా కౌన్సిల్ సభ్యులు నకిరెకంటి లింగస్వామి , భూతరాజు శ్రీహరి , ఇరిగి ఆంజనేయులు , సోమ శంకర్ , జెట్టి యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## శాస్త్రీయ దృక్పథం పెంపొందే విధంగా పాఠ్యాంశాల్లో మార్పులు చేయాలి



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** దేశం సాంకేతికంగా అభివృద్ధి చెంది ప్రపంచ దేశాలతో పోటీపడాలంటే విద్యార్థులకు శాస్త్రీయ దృక్పదం పెంపొందించే విధంగా పాఠ్యాంశాల్లో మార్పులు తేవాలని జన విజ్ఞాన వేదిక జాతీయ కన్వీనర్ డాక్టర్ మువ్వా రామారావు అన్నార. ఆదివారం పట్టణంలోని జ్యోతి ఆసుపత్రి కాన్ఫరెన్స్ హాల్‌లో జేవీవీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కందుకూరి సుదర్శన్ అధ్యక్షతన జరిగిన విద్యా విధానం శాస్త్రీయ దృక్పదం సెమినార్‌లో ఆయన పాల్గొని ప్రసంగించారు. విద్యా సంవత్సరంలో విద్యార్థులకు శాస్త్రీయ దృక్పథంపైన అవగాహన కల్పించడానికి కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. జేవీవీ జిల్లా అధ్యక్షుడు సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా పాఠ్యాంశాల్లో మార్పులు తేవాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షుడు అంబటి నాగయ్య మాట్లాడుతూ భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 51ఎహెచ్ ప్రకారం ప్రతి పౌరుడ శాస్త్రీయ దృక్పదం కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో జేవీవీ కొండల్‌రెడ్డి, సత్యనారాయణ రావు, యుటీఎఫ్ నాయకులు శ్రీనివాసచారి, బీసం రామయ్య, జ్వాల, భిక్షమయ్య, గణేష్‌శర్మ, కిరణ్మయి, మధుసూదన్, శ్రీనివాస్, ప్రశాంత్, సందీప్, శ్రీధర్, జానకిరాములు, దశరథరెడ్డి పాల్గొన్నారు.




## వ్యాపారం నిర్వహించేవారు విధిగా ట్రేడ్ లైసెన్స్ తీసుకోవాలి

**ప్రజాపక్షం/సూర్యాపేటటౌన్:** పట్టణంలో వ్యాపారులు నిర్వహించే వారు విధిగా తమ షాపులకు మున్సిపాలిటి అండ్ ట్రేడ్ లైసన్సలు తీసుకోవాలని మున్సిపల్ శానిటరీ ఇన్సెపెక్టర్ సారుగండ్ల శ్రీనివాస్ అన్నారు. మున్సిపల్ కమిషనర్ బి.శ్రీనివాస్ మాట్లాడుతూ పట్టణంలోని 7వవార్డు నందు 100 రోజుల ప్రణాళికలో భాగంగా సమావేశం నిర్వహించారు. తడిపోడి చెత్తను వేరుచేసి మున్సిపల్ వాహనాలకు అప్పగించాలని అన్నారు. రోడ్లపై చెత్త వేయవద్దని, వీధి కుక్కల పట్ల చిన్నారులు జాగ్రత్తలు తీసుకోవాలని, పెంపుడు కుక్కలకు టీకాలు వేయించాలన్నారు. అనంతరం వార్డుకు నీటి సరఫరచేయు నీటివిధానంపై క్లోరినేషన్ టెస్టింగ్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్విరాల్‌మెంట్ ఇంజనీర్ శివప్రసాద్, సయ్యద్ సమ్మి, టిఎంసి శ్వేత, నాగరాజు, జవాన్ శ్రావణ్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌తోనే బలహీన వర్గాల అభివృద్ధి



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** రాష్ట్రంలో బడుగు, బలహీనవర్గాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తలకొప్పుల సైదులు అన్నారు. ఆదివారం మండలంలోని కాల్వపల్లి గ్రామానికి చెందిన మేడబోయిన గంగాభవాని కూతురుకి, కాల్వపల్లితండాకు గ్రామానికి చెందిన ధీరావత్ హరికోటి, పార్వతిల కూతుళ్లకు మంజూరైన కల్యాణలక్ష్మీ చెక్కులను ఆయన పంపిణి చేసి మాట్లాడారు. మంత్రివర్గ విస్తరణలో ఎస్సీలకు రెండు, బీసీకి ఒకటి కేటాయించి మరొకసారి కాంగ్రెస్ సామాజిక న్యాయం పాటించి చరిత్ర సృష్టించిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రతి ఒక్కరికి గుర్తింపు ఇస్తుందని అన్నారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు జంగిలి లింగయ్యయాదవ్, శిరిశాల సాలయ్య, ధీరావత్ లింగానాయక్, ఇస్లావత్ కృష్ణ, నూకపంగా మోహన్‌కుమార్, మేడబోయిన సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## సైనిక్ పాఠశాలలు ఏర్పాటు చేయాలి

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** సుదీర్ఘ పోరాటాలు, అనేకమంది అమరుల త్యాగాల ఫలితంగా వచ్చిన తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటి వరకు సైనిక్ పాఠశాల లేదని మట్టి మనిషి వేనేపల్లి పాండురంగ రావు అన్నారు. ఆదివారం ఆయన స్థానికంగా మాట్లాడుతూ తెలంగాణాకు ముందుకు తీసుకెళ్లేది, అభివృద్ధి పథంలో నిలబెట్టేది విద్యనేనని అన్నారు. తెలంగాణాలో సైనిక్ పాఠశాల ఏర్పాటుకు కృషి చేయాలని ఆయన కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిని కోరారు. ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుతం ఉన్న కోరుకొండ సైనిక్ పాఠశాల కాకుండా మరో మూడు కేటాయించారని కాని ఇప్పటివరకు తెలంగాణాకు ఒక్కటి కూడా కేటాయించలేదని ఆరోపించారు. కేంద్రం పబ్లిక్ ప్రైవేట్ భాగస్వామ్యంతో కొత్త సైనిక్ పాఠశాలలను ఏర్పాటు చేస్తుందని, కేంద్ర ప్రభుత్వం స్పందించి ఇప్పటికైనా తెలంగాణాలో సైతం సైనిక్ స్కూల్స్ ఏర్పాటు చేయాలన్నారు.





## ఆర్థిక సాయం అందజేసిన గద్వాల బ్రదర్స్

**ప్రజాపక్షం/గుండాల;** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం బండకొత్త పల్లి గ్రామానికి చెందిన కన్న బిక్షం ఇటీవల మరణించడంతో ఆదివారం బిక్షం కుటుంబానికి కృష్ణారెడ్డి ఆదేశానుసారం ఆలేరు యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ గద్వాల ఉపేందర్ రూ. 5వేల ఆర్థిక సాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల నాయకులు గద్వాల్ మనికుమార్, నాయకులు సాయి, హరీష్, యాకన్న, రాజు, ప్రశాంత్ పాల్గొన్నారు.

## హర్షం వ్యక్తం

**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** ప్రజా ప్రభుత్వంలో మంత్రి వర్గ విస్తరణలో దళిత, బహుజన నాయకులకు స్థానం కల్పించడం పట్ల కొండమల్లేపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఊట్కూరి వేమన్‌రెడ్డి హర్షం వ్యక్తం చేసినట్లు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. దళిత వర్గం నుండి వివేక్ వెంకటస్వామికి, అడ్లూరి లక్ష్మణ్‌లకు, బహుజన వర్గం నుండి వాకిటి శ్రీహరికి చోటు కల్పించడం సమన్యాయానికి నిదర్శనం అని అన్నారు. త్వరలో మళ్ళీ జరగబోయే మంత్రి వర్గ విస్తరణలో ఎస్టి లంబాడ వర్గానికి చెందిన సినియర్ నాయకుడు, దేవరకొండ ఎంఎల్‌ఏ నేనావత్ బాలునాయక్‌కు కూడా స్థానం కల్పించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. కాంగ్రెస్ గెలుపులో ఎస్టి జనాభాలో లంబాడాలు ఎక్కువగా ఉన్నారని, కాంగ్రెస్ గెలుపులో వారి పాత్ర చాలా ముఖ్యమైనదని అన్నారు.

## ముందస్తుగా చందునాయక్ అరెస్టు

**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** మంత్రి వర్గ విస్తరణలో లంబాడా సామాజిక వర్గానికి స్థానం కల్పించాలని కోరుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇల్లును ముట్టడిస్తారన్న సమాచారంతో ముందస్తుగా సేవాలాల్ బంజారా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొర్ర చందునాయక్‌ను ఆదివారం తెల్లవారుజామున అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈసందర్భంగా చందునాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 10 శాతం జనాభా కలిగిన లంబాడా సామాజిక వర్గానికి చెందిన నాయకులకు మంత్రి వర్గ విస్తరణలో చోటు కల్పించకపోవడం అన్యాయం అని అన్నారు. ఎన్ని అరెస్టులు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వంపై తమ ఉద్యమం ఆగదని అన్నారు. త్వరలో మరల జరగబోయే మంత్రి వర్గ విస్తరణలో లంబాడా సామాజిక వర్గానికి చెందిన నాయకులకు కచ్చితంగా చోటు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



# సుదూరంగా మూడు అంగన్‌వాడీ కేంద్రాలు..

### ఆసక్తి చూపని పిల్లల తల్లిదండ్రులు..

### ఇబ్బంది పడుతున్న గర్భిణీలు, బాలింతలు..



**పజాపక్షం/నందికొండ:** అంగన్వాడీ కేంద్రాలనేవి చిన్నపిల్లలకు, గర్భిణీలకు, బాలింతలకు, సేవ చేసే నిమిత్తం వారికి దగ్గరలో అందుబాటులో ఉండే విధంగా ఏర్పాటు చేయాలి. కానీ నందికొండ మున్సిపాలిటీలో పైలాన్ కాలనీకి లోని9,10,11 వార్డులకు చెందిన మూడు అంగనవాడి కేంద్రాలను ఐదు కిలోమీటర్ల దూరంలో ఉన్న హిల్ కాలనీలోని ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో ఏర్పాటు చేశారు.ఈ అంగన్వాడి కేంద్రాలు ఉండవలసిన వార్డులలో ఉండకుండా ఎక్కడో సుదూరంగా ఏర్పాటు చేస్తే తమ పిల్లలు చాలా ఇబ్బందులు పడుతున్నారని అదే విధంగా వారితో పాటు గర్భిణీ )లు, బాలింతలు అంగన్వాడి కేంద్రాలకు చేరుకోవాలంటే అనేక ఇబ్బందులకు గురికావాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అందుకు సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి ఏ వార్డుకు సంబంధించిన అంగన్వాడీ కేంద్రాలను ఆ వార్డులోనే ఏర్పాటు చేయాలని గర్భిణీలు,బాలింతలు,చిన్న పిల్లల తల్లిదండ్రులు కోరుతున్నారు.

# వివేక్‌కి మంత్రి పదవి ఇవ్వడం అభినందనీయం

**ప్రజాపక్షం/ నల్లగొండ టౌన్:** కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి ఎనలేని సేవలు చేసి పార్టీ అధికారం రావడానికి కృషిచేసిన డాక్టర్ వివేక్ వెంకటస్వామి కి మంత్రివర్గంలో స్థానం కల్పించినందుకు రాష్ట్ర మాలమహానాడు నాయకులు చేపూరి అనిల్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అభినందనలు తెలియజేశారు. నల్లగొండలో ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడంలో వెంకట స్వామి కుటుంబం ముందు వరసలో ఉంటుందని స్వాతంత్రం వచ్చిన కాలం నుండి కాంగ్రెస్ పార్టీలో కాకా జి వెంకటస్వామి క్రియాశీలక కార్యకర్తగా పనిచేస్తూ అనేకసార్లు పార్లమెంటు సభ్యులుగా పని చేశారని గుర్తించారు . కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడంలో వెంకటస్వామి అహర్నిశలు కష్టపడి పార్టీకి అండదండగా ఉన్నారనీ వారి సేవలను గుర్తించి ఆదిష్టానం వివేక్ కు మంత్రిగా అవకాశం కల్పించినందుకు మాలలు అందరూ కాంగ్రెస్‌కి అండగా ఉంటారని అన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో పిల్లలను చేర్పించాలి



**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** ప్రభుత్వ పాఠశాలలలో పిల్లలను చేర్పించాలని మండల విద్యాధికారి ఆర్. నాగేశ్వర్‌రావు అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ బడిబాటలో కార్యక్రమంలో భాగంగా ఉపాధ్యాయులతో కలిసి ఆయన ఆదివారం మండల పరిధిలోని గుడితండా, ఇస్లావత్‌తండాలలో ఇంటింటి ప్రచారం నిర్వహించి విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలలో చేర్పించాలని కోరారు. కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన భోధన విద్యార్థులకు అందిస్తున్నామని అన్నారు. ప్రభుత్వం ఉచితంగా ఇచ్చేటటువంటి పుస్తకాలు, యూనిఫారంలు, మధ్యాహ్న భోజనంలను సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులను కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కట్టెబోయిన శ్రీనివాసులు, జాన్‌నాయక్, సైదులు, గణేష్, గీతాంజలి తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**ప్రజాపక్షం/మోటకొండూరు :** మోటకొండూర్ మండల కేంద్రంలోని విశ్వశాంతి హై స్కూల్‌కు చెందిన 2004/2005 బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనాన్ని ఆదివారం పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అప్పుడు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను శాలువాలతో ఘనంగా సన్మానించి అప్పటి తీపి జ్ఞాపకాలు నేమరు వేసుకున్నారు. పాఠశాల కరస్పాండెంట్ విజయ లక్ష్మి, ప్రిన్సిపాల్ వినోద్ రెడ్డి, టీచర్లు ప్రభాకర్ రెడ్డి, చిన్నయ్య, బాలయ్య, విద్యార్థులు కుమార్, బాలరాజు, రాజన్న, శ్రీధర్, రెడ్డి, ఉపేందర్, కిరణ్, కరుణాకర్, సుదీప్తి, రేణుక, ప్రవీణ్ పాల్గొన్నారు.



## సిసిరోడ్లు ఏర్పాటు చేస్తాం

**ప్రజాపక్షం/ నల్లగొండ టౌన్ :** పట్టణంలోని అన్ని కాలనీ లలో సీసీ రోడ్లు, డ్రైనేజీ లు లేని చోట్ల నిర్మిస్తామని మాజి మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నల్లగొండ పట్టణ అధ్యక్షులు గుమ్ముల మోహన్ రెడ్డి హామీ ఇచ్చారు. ఆదివారం నల్లగొండ పట్టణం లోని 12 వార్డ్ మాధవ నగర్ లో ఉన్న గోకుల్ నగర్ నుండి మాధవ్ నగర్ మైనారిటీ ఏరియా వరకు నూతన సీసీ రోడ్లకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 12 వార్డ్ లో ఉన్న అన్ని కాలనీ లలో సీసీ రోడ్లు డ్రైనేజీ లు లేని చోట్ల నిర్మిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజి జడ్పీటీసీ వంగూరి లక్ష్మయ్య, మామిడి కార్తీక్, బషీరొద్దీన్, ఎండీ రంజాన్, ఎండీ మియా, జహంగీర్, హుస్సేన్, కాశిం, సుదర్శన్, రాజు, ప్రసాద్, సంతు, చిట్టి , సుభాష్ , సంగీతరావు, సుదర్శన్, రాజు, 12 వార్డ్ నాయకులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## గోపినాథ్ మరణం పార్టీకి తీరనిలోటు

**ప్రజాపక్షం/దేవరకొండ:** పార్టీ సినియర్ నేత, బిఆర్‌ఎస్ పార్టీ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు, జూబ్లీహిల్స్ ఎంఎల్‌ఏ మాగంటి గోపినాథ్ మరణం పట్ల నల్గొండ జిల్లా బిఆర్‌ఎస్ అధ్యక్షులు, దేవరకొండ మాజీ ఎంఎల్‌ఏ రమావత్ రవీంద్రకుమార్ త్రీవ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వారి మరణానికి చింతిస్తూ తన సంతాపాన్ని ప్రకటించారు. జూబ్లీహిల్స్ ఎంఎల్‌ఏగా నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ, హైదరాబాద్ నగర సినియర్ రాజకీయ నాయకుడిగా మాగంటి గోపినాథ్ తనదైన స్థానాన్ని సంపాదించుకున్నారని ఆయన మాగంటి జ్ఞాపకాలను స్మరించుకున్నారు. మాగంటి గోపినాథ్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

## టెంట్‌హౌజ్ ప్రారంభం



**ప్రజాపక్షం/గుండాల;** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం తుర్కలషాపురం గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన వరలక్ష్మి టెంట్ హౌజ్‌ను ప్రారంభించిన మాజీ ఎంపిటిసి కొర్న నరేష్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో శుభకార్యాలు జరిగినప్పుడల్లా మండల కేంద్రానికి వెళ్ళి టెంట్ సామాను తెచ్చుకోవడం వలన గ్రామ ప్రజల కు ఇబ్బందితో పాటు అధిక ఖర్చు కూడా అవుతుందని ఇది దృష్టిలో ఉంచుకొని మన గ్రామంలోనే టెంట్ హౌజ్ ను ఏర్పాటు చేయడం శుభపరిణామం అని ఆయన అన్నారు. ప్రజలకు తక్కువ ధరకు టెంట్ సామాగ్రిని అందించాలని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో వరలక్ష్మి టెంట్ హౌజ్ యజమాని గడ్డం దయాకర్, ముత్యాలు, ధనుంజయ్ తదితరులు పాల్గొన్నారు.

## కంఠమహేశ్వర స్వామి వార్షికోత్సవాలు



**ప్రజాపక్షం/ నల్లగొండ టౌన్:** గౌడ కులస్తుల ఆరాధ్య దైవమై న కంఠమహేశ్వర స్వామి వారి వార్షికోత్సవాలు ఆదివారం పట్టణ సమీపంలోని పానగల్ లో గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ కంఠమహేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవం అత్యంత ఘనంగా జరిగింది. ముందుగా మహిళలు తలపై బోనాన్ని పెట్టుకొని డప్పు చప్పుల మధ్య ఊరేగింపుగా ఆలయ ప్రాంగణానికి చేరుకున్నారు. అనంతరం సురబాంబ దేవి వనం మైసమ్మ సమేత శ్రీ కంఠమహేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు మహిళలు యువకులు పాల్గొన్నారు.

